# 63- ఖుర్ఆన్ పారాయణ ఘనత

عن ابى هريرة ﵁ قال: قال رسول الله ﷺ: **((أيحب أحدكم إذا رجع الى اهله ان يجد فيه ثلاث خلفات عظام سمان؟))** قلنا: نعم، قال: **((فثلاث آيات يقراهن احدكم في صلاته خيرله من ثلاث خلفات عظام))**

ప్రవక్త ﷺ ఇలా ప్రవచించారని, అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"మీలో ఒక వ్యక్తి తన ఇంటికి పోయినప్పుడు అక్కడ అతనికి బలిసిన, చూలుగల మూడు ఒంటెలు లభించడం సంతోషమేనా, ఇష్టమేనా**? అని అడిగారు ప్రవక్త ﷺ. 'అవును' అని మేమన్నాము. అప్పుడు ప్రవక్త ﷺ **"మీలో ఒక వ్యక్తి నమాజులో మూడు ఆయతులు చదివాడంటే అది అతనికి బలసిన, చూలుగల మూడు ఒంటెలకంటే ఎంతో ఉత్తమం"** అని విశదపరిచారు. (ముస్లిం).

عن عبد الله بن مسعود ﵁ قال: قال رسول الله ﷺ: **((من قرأ حرفا من كتاب الله فله حسنة، والحسنة بعشر أمثالها، لا اقول: الم حرف، ولكن ألف حرف، ولام حرف، وميم حرف،))** أخرجه الترمذي

ప్రవక్త ﷺ సెలవిచ్చారని, అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ﷺ ఉల్లేఖించారుః **"ఎవరైతే అల్లాహ్ (పంపిన దివ్య) గ్రంథం నుండి ఒక్క అక్షరం చదువు-తారో వారికి ఒక్క పుణ్యం. ఒక్క పుణ్యం పది రెట్లు ఎక్కువ లభించును. అలిఫ్, లాం, మీమ్ ను ఒక్క అక్షరం అనడం లేదు. అలిఫ్ ఒక్క అక్షరం. లామ్ ఒక్క అక్షరం. మీమ్ ఒక్క అక్షరం"**. (తిర్మిజి).

عن عائشة رضي الله عنها قالت: قال رسول الله ﷺ: **((الذي يقرأ القرآن وهو ماهر به مع السفرة الكرام البررة، والذي يقرأ القرآن ويتعتع فيه وهو عليه شاق له اجران))**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారని, ఆయిష రజియల్లాహు అన్హా ఉల్లేఖించారుః **"ఖుర్ఆన్ కంఠస్తం చేసినవారు విధేయులైన, గౌరవనీయులైన దైవదూతలతో ఉంటాడు. మరొక వ్యక్తి ఖుర్ఆన్ పఠించడం అతనికి ఎంతో ప్రయాసతో కూడిన పని. అయినప్పటికీ దాన్ని పఠించి కంఠస్తం చేస్తాడు. అలా రెట్టింపు పుణ్యానికి అర్హుడవుతాడు"**. (బుఖారి, ముస్లిం).

## విశేషాలుః

1- ఖుర్ఆన్ పారయణం ఘనత తెలిసింది.

2- ఒక్కో అక్షరానికి ఒక్కో పుణ్యం.

3- ఖుర్ఆన్ కంఠపాటి స్వర్గంలో గౌరవనీయులైన దైవదూతలతో ఉంటాడు.

4- కష్టం, ప్రయాసంతో ఖుర్ఆన్ పఠించు వ్యక్తికి రెట్టింపు పుణ్యఫలం లభిస్తుంది.